తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
14 మే 2024
సంపుటి : 01
సంచిక : 346
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేడు వారణాసిలో ప్రధాని మోడీ నామినేషన్

- కాశీ వీధుల్లో మోడీ భారీ రోడ్‌షో
- హాజరైన సిఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు

**తరంగాలు-వారణాసి,**

ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సాయంత్రం నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ప్రారంభించడానికి ముందు లంక ప్రాంతంలోని మాలవ్య చౌరస్తా వద్ద ఉన్న విద్యావేత్త, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న ప్రధాని మోడీ వెంట ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రోడ్‌షోలో -మిగతా 2 లో

## ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదు

- రాయబరేలి ప్రచారంలో ప్రజల ప్రశ్నలకు రాహుల్ స్పందన

**తరంగాలు-లక్నో,**



ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలీలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ -మిగతా 2 లో



## పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా కృషి చేశారు

- అభినందనలు తెలిపిన కెటిఆర్, హరీష్ రావు

**తరంగాలు-హైదరాబాద్,**

లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వస్తాయని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లు,తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన క్షేత్రస్థాయి పార్టీ శ్రేణులు అందరికీ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావన్నది కాకుండా.. ఇప్పటి పరిస్థితుల్లో ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా.... ఆ సవాళ్లను ఎదుర్కొనీ తిరిగి నిలబడి పోరాటం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడటం ఆషామాషి వ్యవహారం కాదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంట నడిచి, ఈ ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతమని అన్నారు. గత ఐదు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. -మిగతా 2 లో



# తెలంగాణ లో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ
- 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్
- 65శాతం వరకు నమోదయ్యే ఛాన్స్
- హైదరాబాద్÷-లో అతి తక్కువగా పోలింగ్ నమోదు
- అమరచింతలో మొరాయించిన ఇవిఎంలు

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ పక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో 6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలు మినహా సజావుగా పోలింగ్ కొనసాగింది. కాగా వనపర్తి జిల్లా అమరచింత జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్ 228/77లో ఈవీఎంలు మొరాయించాయి. రెండు గంటలుగా ఈవీఎంలు పని చేయకపోవడంతో ఓటింగ్‌ను నిలిపివేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 3 గంటల వరకు 52.34 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో 39.92 శాతం పోలింగ్ నమోదైంది. మంథని..బెల్లంపల్లి లో ఎక్కవ శాతం ఓటర్లు క్యూ లైన్లో వేచి ఉన్నారు. అలాగే మంచిర్యాల లో సమయం ముగిసినప్పటికి ఓటర్లు బారులు తీరారు. అయితే ఉదయం నుంచే మందకొడిగా పోలింగ్ ప్రారంభం అయ్యింది. నగరంలో అయితే ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ పక్రియ ముగిసింది. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకు -మిగతా 2 లో



## మరోమారు పాఠశాలలకు బాంబు బెదిరింపులు

వెంటనే రంగంలోకి దిగి తనిఖీలు చేసిన పోలీసులు

లక్నో,

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అకతాయిల ఆగడాలు రోజు రోజుకు శృతి మించుతున్నాయి. ఎయిర్ పోర్టులు, పాఠశాలలు, ఆసుపత్రులకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆ క్రమంలో ఆ సమయంలో సదరు సంస్థల సిబ్బంది పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. తాజాగా ఉత్తరప్రదేశ్ లక్నోలోని గోమతి నగర్‌లో పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులను గ్రౌండ్‌లోకి తరలించి.. మీ పిల్లలను ఇంటికి తీసుకు వెళ్లాలంటూ.. -మిగతా 2 లో

## వందరోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం



- ఇండియా కూటమి విజయం సాధిస్తోంది
- 75 ఏళ్ల మోడీకి పదవి ఎలా ఇస్తారు
- మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తరంగాలు-కొడంగల్,**

సెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 33.5 శాతం ఓట్లు వచ్చాయని.. ఈ ఎన్నికల్లో అంతకు మించివస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండమని తెలిపారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లో కుటుంబసమేతంగా సీఎం రేవంత్ ఓటేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అసెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయని-మిగతా 2 లో



## ప్రధాని మోడీ మతపర ప్రసంగాలు

- చర్యలకు ఇసిని ఆదేశించాలంటూ పిటిషన్
- మెరిట్ లేదంటూ తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ,

లోక్‌సభ ఎన్నికల్లో మతపరమైన విభజన ప్రసంగాలు చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు -మిగతా 2 లో



## ప్రశాంతంగా తెలంగాణ పోలింగ్

- భద్రత మధ్య ఇవిఎంల తరలింపు
- పూర్తిస్థాయి ఓటింగ్ శాతం నేడు ప్రకటన
- సిఇవో వికాస్ రాజ్ వెల్లడి

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల అధికారి(సీఈవో) వికాస్ రాజ్ వెల్లడించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తలేదన్నారు. మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా వచ్చారని పేర్కొన్నారు. ఇంకా 13, 14 వందల పోలింగ్ స్టేషన్లో ఇంకా పోలింగ్ నడుస్తోందని తెలిపారు. ఉదయం నుంచి పోలింగ్ మంచిగా జరిగిందన్నారు. తెలంగాణలో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైందని.. అత్యధికంగా మెదక్‌లో -మిగతా 2 లో



## ఇండియా కూటమి విజయం సాధిస్తే..మేలే

- జూన్ 5ననే జైలు నుంచి బయటకు వస్తా
- కేజ్రీవాల్ ఆశాభావం

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన పక్షంలో జూన్ 5న తాను తీహార్ జైలు నుంచి తిరిగి వస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయి ఎన్నికల ( -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# తెలంగాణలో ముగిసిన పోలింగ్

(మొదటి తరువాయి)

పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగింది. మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ పక్రియ ముగిసింది. ఉదయం మొదలయిన పోలింగ్ సాయంత్రం తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ పక్రియ ఊపందుకుంది. అన్ని నియోజకవర్గాల పరిధిలో ఓటర్లు ఉత్సాహంతో ఓటు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 69.81 శాతం, భువనగిరిలో 72.34 శాతం, చేవెళ్లలో 53.15 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, కరీంనగర్‌లో 67.67 శాతం, ఖమ్మంలో 70.76 శాతం, మహబూబాబాద్‌లో 68.60 శాతం, మహబూబ్‌నగర్‌లో 68.40 శాతం, మల్కాజ్‌గిరిలో 46.27 శాతం, మెదక్‌లో 71.33 శాతం, నాగర్‌కర్నూల్‌లో 66.53 శాతం, నల్లగొండలో 70.36 శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, పెద్దపల్లిలో 63.86 శాతం, సికింద్రాబాద్‌లో 42.48 శాతం, వరంగల్‌లో 64.08 శాతం, జహీరాబాద్‌లో 71.91 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ లో



**47.88 శాతం – హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్**

నమోదు అయ్యింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో సాయంత్రం 5 గంటల వరకూ 47.88 శాతం నమోదైంది. హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సాయంత్రం 5 గంటల వరకూ 53.15 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపింది. కామారెడ్డి జిల్లా దోమకొండ ముత్యంపేటలో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై నిలబడ్డ తమపై ఎస్సై దాడి చేశారని.. నిరసిస్తూ పోలింగ్ బూత్ వద్ద ఇరు పార్టీల కార్యకర్తలు ఆందోళన చేశారు. ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఓ ఓటరు అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో జయరాజ్ అనే వ్యక్తి ఓటు వేస్తూ సెల్ఫీ తీశారు. ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు సదరు ఓటరుపై కేసు నమోదు చేశారు. కామారెడ్డి జిల్లా పిప్రియాల్ తండాలో సాయంత్రం 3 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచి తండా వాసులు పోలింగ్ బహిష్కరించగా.. అధికారులు నచ్చచెప్పడంతో ఓటు వేసేందుకు సాయంత్రం వచ్చారు. కాగా, సమస్యలు పరిష్కరించలేదని గిరిజనులు ఓటింగ్ బహిష్కరించారు. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఒకే రూట్ లో మాధవీలత, ఒవైసీ పోలింగ్ కేంద్రాలు పరిశీలించాన్నారు. రెండు వాహనాలు ఒకే రూట్ లో రావడంతో గందరగోళం నెలకొంది. మాధవీలతను పాతబస్తీ వాసులు అడ్డుకున్నారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు యువకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే, పోలీసుల తీరుపై మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీలో ఎన్నికల సిబ్బంది, కొందరు స్థానిక నేతలు ఇంటింటికీ తిరుగుతూ తలుపులు కొట్టి మరీ ఓటర్లను పిలిచారు. అంతా ఓటు వేసేందుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా నెల్లికుదురు మండలం హేమ్లతాండా పోలింగ్ బూత్ 160లో బాలకృష్ణ అనే ఓటర్ ఓటు వేసే దృశ్యాలను మొబైల్ లో వీడియో తీశాడు. తన తండ్రి గ్రామ పంచాయతీ సిబ్బంది కావడంతో ఫోన్ తో పోలింగ్ బూత్ లోకి అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఓటు వేసిన వీడియోను సదరు ఓటరు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ క్రమంలో ఎన్నికల సిబ్బంది అభ్యంతరం తెలిపారు.

## వందరోజుల పాలనకు
# ఈ ఎన్నికలు రెఫరెండం

(మొదటి తరువాయి)

ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలని హితవుపలికారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరని సీఎం వెల్లడించారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోందని.. 400 సీట్లు ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవన్నారు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని నిలదీశారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి పేరుతో తాము ప్రజలను ఓట్లు అడుగుతోంటే... మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని



అన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని.. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15 సెకన్ల కామెంట్స్‌పై చర్యలు లేవని మండిపడ్డారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదని ప్రశ్నించారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తు ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించాలన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అడిగారు. రైతు బంధు ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి స్పష్టం చేశారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులను గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్‌పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కూడా కేఏపాల్ లాగే మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ విసిరారు.

# ప్రశాంతంగా తెలంగాణ పోలింగ్

(మొదటి తరువాయి)

71.33 శాతం పోలింగ్ నమోదు కాగా.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.17 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. కేంద్ర ఆధ్వర్యంలో ఉండే యాప్‌లలో 415 ఫిర్యాదులు రాగా.. వేర్వేరు ప్రాంతాల్లో 38 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయన్నారు. 225 ఫిర్యాదులు సీ విజిల్ యాప్ ద్వారా వచ్చాయన్నారు. భారీ బందోబస్తుతో స్ట్రాంగ్‌రూమ్స్‌లో ఈవీఎంలను భద్రపరుస్తామన్నారు. ఈవీఎంలలో సమస్య వస్తే వెంటనే రీప్లేస్ చేశామని.. సాయంత్రం ఐదు గంటలకు వచ్చిన పోలింగ్ శాతం అంచనానే అంటూ సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రాత్రి 7 గంటల తర్వాత కచ్చితమైన పోలింగ్ శాతం వస్తుందని.. మంగళవారమే పూర్తి పోలింగ్ శాతం వస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు 330 కోట్లు సీజ్ చేశామన్నారు. 44 కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయని.. జనరల్ అబ్జర్వర్స్ ఇచ్చే నివేదిక మేరకు ఎక్కడైనా రీపోలింగ్ అవసరమా లేదా నిర్ణయిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా పోలింగ్ కేంద్రాల్లో ప్రజల స్వచ్ఛందంగా ఓటు వేయడానికి వచ్చారన్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో భారీ సంఖ్యలో క్యూలైన్లో ఓటర్లు ఉన్నారన్నారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత ఆలస్యమైందని తెలిపారు. వర్షం కురిసినప్పటికీ ఎక్కడా ఇబ్బంది లేకుండా పోలింగ్ సిబ్బంది సరైన సమయానికి పోలింగ్ను స్టార్ట్ చేశారన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా సమస్య ఉంటే 1950కి ఫిర్యాదు చేయాలన్నారు. 70 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు. కొన్ని చోట్ల వర్షాల వల్ల నిర్మల్,ఆదిలాబాద్,ఆసిఫాబాద్‌లో ఇబ్బందులు వచ్చాయన్నారు. 1-2 శాతం ఈవీఎంలు ఆలస్యంగా వెళ్లాయన్నారు. పరిస్థితి అంతా అదుపులోనే ఉందని తెలిపారు. తెల్లవారుజామున 5:30 గంటలకే మాక్ పోలింగ్ జరిగిందని.. 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ అయిందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ బాగుందన్నారు. ఈవీఎంలు కొన్ని చోట్ల మొరాయించాయన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద ఫిర్యాదును చెక్ చేస్తామని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ జరిగింది. అతి సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియగా.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 5 గంటలకు ముగిసింది. అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు మినహా

## నేడు వారణాసిలో ప్రధాని మోడీ నామినేషన్

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. 7వ దశ లోక్‌సభ ఎన్నికలలో జూన్ 1న వారణాసి స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని మోడీ వరుసగా మూడవ పర్యాయం ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. మాత్రాశక్తికి ప్రతిరూపంగా కాషాయ రంగు వస్త్రాలు ధరించి మహిళలు పెద్ద సంఖ్యలో మోడీ ప్రయాణిస్తున్న వాహనం ముందు నడిచారు. మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, మహేశ్వరి, మార్వారీ, తమిళ, పంజాబీ తదితర భాషలకు చెందిన ప్రజలు 11 జోన్లలోని 100 పాయింట్ల వద్ద ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు. శంఖనాదాలు, డోలు, డమరుక వాయిద్యాల హోరుతో రోడ్‌షో మార్మోగిపోయింది. రోడ్‌షో మార్గం పొడవునా కాశీ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తుల కటౌట్లను అమర్చారు. సంత్ రవిదాస్ గేట్, అస్సీ, శివాల, సోనార్‌పురా, జంగంబాడి, గోదౌలియా మీదుగా రోడ్‌షో కాశీ విశ్వనాథుని ఆలయం వరకు సాగింది. అనంతరం గంగానదిలో పుణ్య స్నానమాచరించిన మోడీ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బిఎల్‌డబ్లు అతిథిగృహంలో ప్రధాని మోడీ రాత్రి బసచేశారు.

## ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదు

(మొదటి తరువాయి)

ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. కేరళ వయనాడ్ ఎంపీ స్థానం మరోసారి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఆయన సిట్టింగ్ ఎంపీ. అలాగే, కాంగ్రెస్ కంచుకోట రాయ్‌బరేలీలో సైతం బరిలోకి దిగారు. ఇక్కడ ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభలో పాల్గొన్న పలువురు జనం రాహుల్ జీ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్పందిస్తూ.. 'ఇప్పుడు నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు (అబ్ జల్దీ హి కర్నీ పడేగీ)' అని నవ్వి అభివాదం చేస్తూ ప్రసంగాన్ని ముగించారు. అక్కడే ఉన్న ప్రియాంక గాంధీ సైతం నవ్వుతూ ఉండడం కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ మొన్నటి వరకు పోటీ చేస్తూ వచ్చారు. ఆమె స్థానంలో రాహుల్ గాంధీ పోటీలో ఉన్నారు

## ప్రధాని మోడీ మతపర ప్రసంగాలు

(మొదటి తరువాయి)

ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు.
పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు అందని కోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదనందున తోసిపుచ్చు తున్నట్టు పేర్కొంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బీజేపీ నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా కృషి చేశారు

(మొదటి తరువాయి)

మ పార్టీ సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరిగా ఏలాంటి చెల్లింపులు చేయకుండా పార్టీ మీద, తెలంగాణ మీద ప్రేమతో పనిచేశారని కొనియాడారు. కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్‌పైన ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించి, అద్భుతంగా కొట్లాడారని తెలిపారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం.. ఈ ఎన్నికల్లో గొప్ప ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు నిర్విరామంగా పనిచేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేని వన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో మీరు పడిన కష్టం, తపన నాతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారుం

## ఇండియా కూటమి విజయం సాధిస్తే..మేలే

(మొదటి తరువాయి)

పచారం కోసం మూడు వారాల మధ్యంతర బెయిల్‌పై విడుదలైన కేజ్రావాల్‌జూన్ 2న తిరిగి తీహార్ జైలుకు వెళ్లవలసి ఉంటుంది. ఏడు దశల లోక్‌సభ ఎన్నికల చివరి దశ జూన్ 1న జరగనున్నది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆప్ కౌన్సిలర్లను ఉద్దేశించి కేజీవ్రాల్ సోమవారం ప్రసంగిస్తూ తీహార్ జైలులో జుడిషియల్ కస్టడీలో ఉన్న తనను నైతికంగా దెబ్బతీయడానికి, అవమానించడానికి ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తీహార్ జైలులోని తన సెల్‌లో రెండు సిసిటివి కెమెరాలు ఉన్నాయని, వాటి ద్వారా తన కదలికలను 13 మంది అధికారులు పర్యవేక్షించారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి కూడా సిసిటివి ఫీడ్ వెళ్లేదని, ఆయన కూడా తనను గమనించేవారని కేజీవ్రాల్ ఆరోపించారు.

## మరోమారు పాఠశాలలకు బాంబు బెరింపులు


(మొదటి తరువాయి)

వారి తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం సమాచారం అందించింది. మరోవైపు పోలీసులు, భద్రత సిబ్బంది, బాంబు డిస్పొజబుల్ స్క్వాడ్ బృందం ఆ యా పాఠశాలలకు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తుంది. ఇంకోవైపు ఆదివారం న్యూఢిల్లీలోని బురారీ, సంజయ్ గాంధీ ఆసుపత్రులకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి.అలాగే అంతకుముందు న్యూఢిల్లీలోని వివిధ పాఠశాలలకు ఇదే తరహాలో బాంబు బెదిరింపులు అందాయి. ఇక నాగపూర్, గోవా, జైపూర్ విమానాశ్రయాలకు సైతం బాంబు బెదిరింపులు అందాయి. పోలీసులు, భద్రత సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఇవన్నీ నకిలీ బెదిరింపులని వారు తేల్చి చెప్పారు. ఇంకోవైపు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు వినియోగించుకున్న

- టీ ఎస్ ఎస్ ఎ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం



**తరంగాలు /కారేపల్లి //**
సార్వత్రిక ఎన్నికల సందర్బంగా సోమవారం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం, నెహ్రు, పేరుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సత్యం మాట్లాడుతూ ప్రజలు విచక్షణతో అలోచించి అవినీతి రహిత పాలన అందించే వారికీ మీ అమూల్యమైన ఓటు వేయాలని తెలిపారు. భారత దేశ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవలన్న, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్న, రాబోయే రోజులలో భవిష్యత్ బాగుండాలన్న ప్రజలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన





## -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలలి

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
జిల్లాలో ఈరోజు ఉదయం 7 గంటల నుంచి ప్రక్రియ ప్రారంభమైందని, జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుటకు కాను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలన చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వర్గ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవి పల్లి మండలం చేతకొండ మహిళా పోలింగ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాల్వంచ మండలం లోని సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా72వ పోలింగ్ కేంద్రంలోకలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడ ఓటర్లు ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన స్వీప్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగన్నాథపురం లో ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సందర్శించారు. అక్కడ దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు మరియు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్ఆర్ తోటలోని :111 వాణీ విద్యానికేతన్ లో ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్స్..

# తన ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు




వరంగల్ మట్టవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో తన ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు. ప్రజలంతా తమ ఓటు ఆంధ్రబాలిక కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్ గుండు కోరారు



ఆంధ్రబాలిక కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు....



అంబేద్కర్ సెంటర్లోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న సీపీ అంబర్ కిషోర్ ఝూ



శివనగర్ ప్రకాష్ మెమోరియల్ హైస్కూలులో ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ దంపతులు....



వంచనగిరిలో తన ఓటుహక్కును వినియోగించుకున్న మంత్రి కొండా సురేఖ.



హంటర్ రోడ్డు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కు వినియోగించుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



తన ఓటు హక్కు వినియోగించుకున్న హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ ఎక్సైజ్ కాలనీ నందు కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు...



హన్మకొండ టీచర్స్ కాలనీ ఫేజ్ -1 లోని కమ్యూనిటీ హాల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.




వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హన్మకొండ 54 వ డివిజన్ లోని పోచమ్మకుంట ఉన్న తేజస్విని స్కూల్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న దాస్యం దంపతులు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా సోమవారం రోజున వడ్డేపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు

## ఓటు హక్కు వినియోగించుకున్న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్



ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులైన ప్రతిఒక్కరూ పాల్గొని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వరంగల్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కోరారు. హన్మకొండ జిల్లాలోని



ఓ సిటీ సమీపంలోని ప్రతాప్ నగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూలులో 143వ నంబర్ బూత్లో ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు రేణుక దంపతులు....



ఓటు హక్కు వినియోగించుకున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ : ఓటు హక్కు వినియోగించుకున్న వరంగల్ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబైద్ బాబా. నగర ప్రజలంతా స్వచ్ఛందంగా బయటికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు



కాజీపేట ఫాతిమా నగర్ బిషప్ బేరట స్కూల్లో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు

# మహిళా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్ ఓ, కలెక్టర్ ప్రావీణ్య....







### -కిడ్డికూప్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్ర సందర్శన...

**వరంగల్, బ్యూరో తరంగాలు**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగం గా వరంగల్ (తూర్పు) అసంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మండిబజార్ కిడ్డికూప్ పాఠశాల లో పూర్తి గా మహిళలచే నిర్వహించబడి ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన మహిళ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించి పోలింగ్ కొనసాగుతున్న విధానాన్ని పరిశీలించి చేపట్టిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలలో వినూత్నంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా మహిళల చే నిర్వహించబడే విధం గా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఉన్న 7 అసంబ్లీ సెగ్మెంట్లలోని ప్రతి సెగ్మెంట్ లో 5 మహిళ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రానికి ఓటర్ల కు స్వాగతం పలికేలా ఆహ్వాన బ్యానర్,ఎంట్రన్స్ నుండి గ్రీన్ కార్పెట్ ఏర్పాటు తో పాటు బెలూన్ లతో అలంకరణ,అన్ని టేబుల్స్ ను వస్త్రం తో కప్పి ఉంచడం,ఓటు వేయడానికి మాతృమూర్తులతో వచ్చే పిల్లలు ఆడుకోవడానికి ఆట బొమ్మల ఏర్పాటు, మహిళా పోలింగ్ సిబ్బందికి ఏక రూప దుస్తులు (డ్రెస్ కోడ్)ధరించి విధులు నిర్వహణ, ప్రత్యేకం గా ఫీడింగ్ రూం ఏర్పాటు,పోలింగ్ కేంద్ర ఆవరణలో రంగవల్లులు , సెల్ఫీ పాయింట్, వాష్ రూం ల ఏర్పాటు, సహాయం అందించడానికి మహిళా సహాయకులు ఏర్పాటు, సూచికలు బాగున్నాయని ఈ సందర్భం గా కలెక్టర్ ప్రశంసించారు. ఇట్టి కార్యక్రమం లో నోడల్ అధికారి రవీకుమార్ తదితరులు పాల్గొన్నారు





# మధ్యహ్నాం 2 వరకు ఓటింగ్ కు గిరిజన తండా దూరం..

### -సమస్యలు పరిష్కరించకుంటే ఎన్నికలనే బహిష్కరిస్తాం..

**తరంగాలు -డిచ్ పల్లి**

అది దట్టమైన అడవి ప్రాంతం అక్కడ చిన్న తండా ఆ తాండలో పార్లమెంట్ ఎన్నికలను రెండు గంటల వరకు తాండవాసులు దూరంగా ఉన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయం తెలుసుకొని తాండకు వెళ్లి గిరిజనులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రెండు గంటల పది నిమిషాలకు తాండవాసులు ఓటు వేయడానికి కేంద్రానికి చేరుకున్నారు. అంతకు ముందు దర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్, మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,ఎల్ ఐ సి గంగాధర్, డిసిసి డెలిగేట్ వెంకట్ రెడ్డి తదితరులు తండా కు చేరుకుని గిరిజనులతో సమావేశం అయ్యారు ఏ సమస్య ఉన్న పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ముందుగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తమకు ఉన్న ఇబ్బందులను వారికి వివరించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ సాగర్ తండా లో 50 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ ఒక్క 110 ఓట్లు ఉన్నాయి. సిర్నాపల్లి నుండి రాంసాగర్ తండా నాలుగు



కిలోమీటర్ల దూరంలో మధ్య అటవీ ప్రాంతంలో ఉంది. గత కొన్ని ఏళ్ల క్రితం తాండకు వీటి రోడ్డు మంజూరు కాగా ఒక కిలోమీటర్ మేర రోడ్డు వేసి పనులను ఆపివేసి ఏండ్లు గడుస్తున్నాయని, ఫారెస్ట్ క్లియరెన్స్ లేకపోవడంతో పనులను ఆపివేయించారు. ఆనాటి నుండి నేటి వరకు తాండ నుండి సిర్నాపల్లి, మండల కేంద్రం, ఇతర చోటికి వెళ్లాలన్న తమందరం నరకం అనుభవించామని ఇదే కాకుండా రాజకీయ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల చుట్టూ ఎన్నోసార్లు వెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని, గ్రామపంచాయతీ సైతం తమ తాండ ను పట్టించుకోకపోవడంతోనే తమ ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గిరిజనులు వాపోయారు. తమతాండలో నీటి ట్యాంకు, వీధి దీపాలు, సిసి రహదారులు వేయాలన్న అటవీ అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని, ఎలాంటి నూతన పనులు చేయకుండా అటవీశఖ అధికారులు ఆపేస్తారని ఇలాగైతే తాము ఉండేదేలా అని వారు ప్రశ్నించారు. రాంసాగర్ తండా అడవికి మధ్యలో ఉండడంతో ఎప్పుడు చిరుతపులులు ఇతర జంతువులు వచ్చి దాడి చేస్తానని భయంతో గడుపుతున్నామని వీధి దీపాలు లేక పూరి గుడిసెల్లోనే తమ జీవిస్తున్నామని వారు అన్నారు అన్ని వివరాలు విన్న నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ మునిపల్లి సాయి రెడ్డిలు ఈసారి కచ్చితంగా రహదారి నిర్మాణానికి ఇందిరమ్మ గృహాలు జన్మించి ఇవ్వడానికి ప్రత్యేకంగా కృషిచేసి త్వరలోనే ఈ ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు గిరిజనులు ఆమెని కచ్చితంగా అమలు చేయాలని వేడుకున్నారు. ఈసారి నాయకుల హామీ మేరకు తమ ఓటు వేస్తున్నామని ఇంకా సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే ఎన్నికలను బహిష్కరించక తప్పని పరిస్థితులు ఉంటాయని వారు అన్నారు. గిరిజనులు ఏకమై ఒక చోటకు చేరి సమావేశమై ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగామణి, మాజీ ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న "మహబూబాబాద్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థి పాల్వంచ దుర్గా



**పినపాక /తరంగాలు**

దేశభద్రత-భవిష్యత్ కై దేశవ్యాప్తంగా సాగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిని పాల్వంచ దుర్గా గారు తన ఓటు హక్కు వినియోగించుకున్నార ఓటు మన హక్కు భారత రాజ్యాంగం మనకు కల్పించిన బలమైన ఆయుధం. ప్రజాస్వామ్యం పరిరక్షణకు అందరం ఓటేద్దాం. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుకుందాం. మన అందరమూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నాను.

## ఓటు హక్కు ను వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**తరంగాలు /మరిపెడ**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా సోమవారం రోజున మరిపెడ మండలం సీతారాంపురం కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 224 బూత్ నెంబర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ దంపతులు

## మల్హార్ లో 71శాతం పోలింగ్



**తరంగాలు-మల్హార్ రావు**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 15 గ్రామాల్లో సోమవారం చిన్నచిన్న అవాంచనియ సంఘటనలు మినహా ఎలాంటి ఘటనలు జరగకుండా కొయ్యుర్ ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 22 పోలింగ్ బుతుల్లో మందకొడిగా 71.17 శాతం మాత్రమే జరిగింది.గత ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 84.18 శాతం కాగా,పార్లమెంట్ ఎన్నికల్లో 13 శాతం ఓటింగ్ తగ్గింది. తాడిచెర్లలో బిఎల్ఓలు ముందస్తుగా ఓటింగ్ స్లిప్స్ ఇవ్వకపోవడంతో ఓటర్లు కొంత గందరగోళానికి గురైయ్యారు. తాడిచెర్ల హైస్కూల్ లో ఉన్న ఇవిఎంలు అరగంట మొరాయించడంతో ఓటర్లు ఆందోళనకు గురైయ్యారు. జిపి సిబ్బంది వికలాంగులను,వృద్ధులను ఓటు వేయడానికి వీల్చైర్ లో తీసుకెళ్లి ఓటు వేయించారు.

## ఇబ్రహీంపట్నం ఓటు హక్కు వినియోగించుకున్న మల్రి నిరంజన్ రెడ్డి



**తరంగాలు-ఇబ్రహీంపట్నం**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకున్న టీపీసీసీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మల్రి నిరంజన్ రెడ్డి .ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి వృద్ధులను,వికలాంగులను పోలింగ్ సెంటర్ వరకు తీసుకెళ్ళి ఓటు వేయించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమన్నారు.

## పోలింగ్ సరళి పరిశీలించిన బీజేపీ ఎంపీ అభ్యర్థి బూరా నర్సయ్య గౌడ్



**తరంగాలు-యాచారం**
యాచారం మండలం కేంద్రం లో జరుగుతున్న పోలింగ్ సరళీని పరిశీలించిన భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ . ఇప్పటి వరకు పోలైన ఓట్ల వివరాలను యాచారం బీజేపీ మండల అధ్యక్షులు రవిందర్ స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ పోలింగ్ భూత్ లో ఓటు వేసిన మహిళలు యువకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు వేయాలి : ఉప్పల శ్రీనివాస్ గుప్త



**తరంగాలు-ఎల్బీనగర్**
నాగోల్ డివిజన్ లోని హరి హర గ్రామర్ స్కూల్ లో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త , కుటుంబ సభ్యులు ఉప్పల స్వప్న ,ఉప్పల సాయి కిరణ్ ,ఉప్పల సాయి తేజ లు . ఓటు హక్కు వినియోగించుకున్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం పవిత్ర ఘట్టంగా అభివర్ణించారు. ఎన్నికల్లో నోట్లు, మద్యంతో ప్రలోభపెట్టడం మంచి కాదన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తరంగాలు-తుర్కయంజాల్**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తుర్క యంజాల్ మున్సిపాలిటీలో తన స్వగ్రామం తొర్రురు లో కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి . మాట్లాడుతూ ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. దాన్ని వినియోగించుకోవడం మన బాధ్యత . అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న

**తరంగాలు-భువనగిరి**
భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పలువురు ప్రముఖులు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ,బిజెపి, బి ఆర్ ఎస్, సీపీఐ(ఎం) ప్రధాన పార్టీల అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, క్యామ మల్లేష్, ఎండి జహంగీర్ లు కుటుంబ సభ్యులతో కలసి తమ గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన స్వంత గ్రామమైన నల్లగొండ జిల్లా శాలిగౌరారం, బాలిశెట్టిగూడెం పోలింగ్ బూత్ నెంబర్ 85 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పసుమాముల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ 298 బూత్ నెంబర్ లో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి శేరిగూడలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ పోలింగ్ కేంద్రంలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సైదాపూర్




లో గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు నియోజకవర్గం, ఆత్మకూరు (ఏం) మండలం, కదిరేనిగూడెం గ్రామంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి మండలం వడపర్తి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి స్వగ్రామమైన అనంతరంలో, జిట్ట బాలకృష్ణ రెడ్డి బొమ్మాయిపల్లిలో , సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ స్వగ్రామమైన ముత్తిరెడ్డి గూడెంలో ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ భువనగిరి పట్టణం బహార్ పేట్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాచకొండ పరిధిలోని సమస్య ఆత్మకమైన పోలింగ్ కేంద్రాలను రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి పరిశీలించారు. రాచకొండ పరిధిలో ప్రశాంతంగా ఓటింగ్ జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఒకటి రెండు చోట్ల పోలీస్ కేంద్రాల వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఓటర్లపై దురుసుగా వ్యవహరించారు.

# మైనింగ్ తవ్వకాలను ఆపాలని

**-పోలింగ్ ను పోలింగ్ ను బహిష్కరించిన మైలారం ప్రజలు**

**తరంగాలు-అచ్చంపేట**
-783 ఓట్లకు గాను 6 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు /అచ్చంపేట నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం మైలారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలను సోమవారం గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించారు మైలారం గ్రామ సమీపంలో ఉన్న గుట్టను ప్రభుత్వం మైనింగ్ ఇవ్వడంతో దాన్ని వ్యతిరేకించిన మైలారం గ్రామస్తులు గత కొన్ని రోజులుగా మైనింగ్ తీయవద్దని తీస్తే ఎన్నికలను బహిష్కరిస్తామని ఆందోళన ధర్నాలు చేపట్టారు సోమవారం నిర్వహించిన పార్లమెంటరీ



ఎన్నికల్లో ఓటు హక్కును బహిష్కరిస్తున్నట్టు గ్రామస్తులు మూకుమాడిగా ఓటును వేసేందుకు రాకపోవడంతో సాయంత్రం 6 గంటల వరకు గ్రామానికి చెందిన 6 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో నలుగురు పురుషులు, ఇద్దరు స్త్రీలు ఉన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, సిఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ పరిసరాల్లో గట్టి పోలీసు భద్రతను చేపట్టారు. ఎన్నికల పోలింగ్ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు 6 మంది తమ ఓటు హక్కువినియోగించుకున్నారని సాయంత్రం 6 గంటల సమయం వరకు సమయం మించిన తర్వాత ఈవీఎంలను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 14 ఎంపీ సీట్లు గెలవబోతున్నాం

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**తరంగాలు-వనపర్తి**
ప్రస్తుతం జరుగుతున్న ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని 66వ పోలింగ్ బూత్ లో ఎంఎల్ఏ మేఘా రెడ్డి, సతీమణి , శారద రెడ్డి దంపతులిద్దరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలాది కుటుంబాలను కలిశామని ఎక్కడ చూసినా ప్రజలు



కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 60 వేల నుంచి 70 వేల ఓట్ల మెజారిటీతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలవబోతున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని ఆయన అన్నారు. హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని దీవిస్తున్న ఓటర్ల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పర్వం

**తరంగాలు-రాయపర్తి :** లోక్ సభ ఎన్నికల పర్వం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 45,778 ఓట్లు ఉండగా 39 గ్రామాల్లో అధికారులు 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తిర్మలాయపల్లి గ్రామంలో టికే తండాతో కలిపి 2525 ఓట్లు ఉండగా రెండు పోలింగ్ బూత్ లను మాత్రమే ఏర్పాటు చేయగా ఓటర్లు గంటల తరబడి క్యూ లైన్ లో నిరీక్షించి పోయారు. కొండూరు, మైలారం పోలింగ్ కేంద్రంలో మోడల్ పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేశారు. కొండూరు గ్రామంలో మొదటి సారిగా ఓటు వినియోగించుకున్న కర్ర సచిన్ రెడ్డికి ఎన్నికల అధికారి రామలింగ చారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు సన్మానించారు. కాట్రపల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య మహేందర్ ప్రత్యేక చొరవ చూపి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు, పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు పడకుండా




ఏర్పాట్లు చేశారు. ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లు ఎండ తీవ్రతకు, ఉక్కపోతకు ఇబ్బందులు పడకుండా ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. ఓటర్ల దప్పిక తీర్చడానికి కూల్ వాటర్, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా టిఫిన్, వెజ్ %-% నాన్ వెజ్ భోజనంతో పాటు స్నాక్స్, కూల్ డ్రింక్స్, మజ్జిగ వంటివి సమకూర్చారు. మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రం ఇంచార్జ్ గుగులోత్ అశోక్ నాయక్ ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి సౌకర్యాలు కల్పించడంతో పాటు పోలింగ్ కేంద్రంలో దగ్గరుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. పోలింగ్ సమయం ముగిసే సరికి 69 శాతం ఓట్లు పోలింగ్ అయిన్నట్లు సమాచారం.

# అకాల వర్షం-అపార నష్టం

**– కల్లాల్లో తడిసి ముద్దాయిన ధాన్యం కుప్పలు**
**– ఆదుకోవాలని రైతులు వేడుకోలు**



తరంగాలు–మల్హర్ రావు
మండలంలో ఆదివారం రాత్రి అకాలంగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయు, కోతకు వచ్చిన పొలాలు గాలి బీభత్సంతో నెలపాలై తీరని నష్టం వాటిల్లిందని బాధిత రైతులు కన్నీరుమున్నీరైయ్యారు.మండలంలో కొయ్యుర్, కొండంపేట, రుద్రారం, ఎడ్లపల్లి, వళ్లెంకుంట, మల్లారం, తాడిచెర్ల, పెద్దతూ డ్ల గ్రామాల్లో వర్షం కురిసింది. రైతులు విక్రయించడానికి కల్లాల్లో అరబోసిన ధాన్యం కుప్పలు తడవుగా, గాలి బీభత్సంతో మామిడి తోటల్లో కాయలు నెలారాలాయి.ప్రధాన రహదారులకు ఇరువైపులా చెట్లు విరిగి కరెంట్ తిగలపై పడడంతో విద్యుత్ సరఫరా నాలుగు గంటలపాటుగా నిలిపిపోయింది.గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఆదివారం కురిసిన వర్షంతో వాతావరణం ఒకేసారి చల్లబడింది.అకాల వర్షం,ఈదురు గాలులతో నష్టపోయిన వరి, మామిడి రైతులను ప్రభుత్వం అదుకోవాలని బాధిత రైతులు వేడుకొంటున్నారు.అలాగే వర్షంతో తడిసిన,రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

# చింతమడకలో ఓటేసిన కెసిఆర్ దంపతులు

**–ఆందోల్‌లో రాజనర్సింహ, దుబ్బాకలో రఘునందన్ ఓటు**




తరంగాలు–సిద్దిపేట,
సిద్దిపేట జిల్లా చింతమడకలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆయన సతీమణి శోభతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలింగ్ బాగా జరుగుతోందన్నారు. 65 శాతానికి మించి పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలదే కీలక పాత్ర అవుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ రాకతో చింతమడకలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు అభివాదం చేస్తూ తిరుగుపయనం అయ్యారు. :ప్రజాస్వామ్య దేశానికి దశ దిశ చూపేది ఓటు మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటాస్ పాఠశాలలో 114పోలింగ్ భూత్‌లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. నేను కుటుంబ సభ్యులతో కలిసి భారత్ నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నా. రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారు. గతం కంటే పట్టణాలలో పోలింగ్ పెరుగుతోంది. ప్రశ్నించే గొంతుక ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. మేధావులు,విద్యావంతులు పోలింగ్‌లో పాల్గొనాలి. ప్రజాస్వామ్యం బలపడాలంటే అందరూ ఓటు వేయాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ప్రజలు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకువాలి' అని హరీశ్ రావు పేర్కొన్నారు.ఇకపోతే మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాటమిరెడ్డి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో ఓటేశారు. మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందర్ రావు దుబ్బాకలో ఓటేశారు. సంగారెడ్డి జిల్లా అందోల్ – జోగిపేట పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిషతో కలిసి 196వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోంది. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారు. 12 – 14 పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుంది. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుంది. బీఆర్ఎస్ పాత్రేమి లేదు' అని రాజనర్సింహ పేర్కొన్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు.

# పోలీసులకే రక్షణ లేకుండా పోయింది

**–తాడిపత్రిలో ఎస్పీ వాహనంపైనే దాడి అమానుషం**
**–హింసాత్మక ఘటనలపై చంద్రబాబు ఆగ్రహం**

తరంగాలు–అమరావతి,
ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ వేళ పలుచోట్ల వైకాపా శ్రేణులు రెచ్చిపోవడంపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. నేటి పోలింగ్‌లో వైకాపా హింస ఎంతవరకు వెళ్లిందంటే.. కనీసం పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోయింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనం పైనే దాడి చేయడం.. తాడిపత్రి టీడీపీ అభ్యర్థి అస్మిత్ రెడ్డిపై దాడికి దిగడం, వైసీపీ హింసా రాజకీయాలకు పరాకాష్ఠ. జగన్ ఐదేళ్ళుగా పెంచి పోషించిన రౌడీ మూకలు.. ఈరోజు తమ దాడుల ద్వారా ప్రజల్లో భయం పుట్టించి పోలింగ్ శాతాన్ని తగ్గించడం ద్వారా లబ్ధి పొందే కుట్ర చేస్తున్నారు. ప్రజలారా... ఈ కుట్రను మీరే తిప్పికొట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ నిర్భయంగా తరలివచ్చి ఓటు వేయాలి. అత్యధిక ఓటు శాతంతో హింసా రాజకీయానికి ముగింపు పలకాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇకపోతే రాష్ట్రంలో ఓటరు చైతన్యం వెల్లివిరిసిందని, ఉదయం 7గంటల నుంచే పెద్ద సంఖ్యలో పోలింగ్ బూత్‌లకు తరలి వచ్చి ఓట్లు వేసిన వారికి తెదేపా అధినేత చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు సాయంత్రం 5 గంటలైంది.. ఉదయం 7 గంటలకు ఎంత పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నారో.. పోలింగ్ ముగిసే ఈ సమయంలో కూడా అంతే ఉత్సాహంగా ఓట్లు వేస్తున్నారు. ప్రజలు ఓటింగ్‌పై ఇంత ఉత్సాహం చూపడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం. ఆ వర్గం ఈ వర్గం అని తేడా లేకుండా అందరూ వచ్చి ఓటేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో అదే జోరు కనిపిస్తోంది. మాచర్ల, నరసరావుపేట వంటి చోట్ల ఓటమి భయంతో వైకాపా హింసకు పాల్పడింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనంపైనే వైకాపా గూండాలు దాడి చేశారు. నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు వాహనాలపై దాడికి పాల్పడ్డారు. మరోవైపు తెనాలిలో వైకాపా ఎమ్మెల్యే ఓటరుపై చేయి చేసుకున్నారు. ఈ స్థాయిలో హింస జరిగినా ప్రజలు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఇంకా పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. ఈ చైతన్యం, ఈ సంకల్పం చూస్తుంటే.. ఈ రోజు రాత్రి వరకు కూడా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోందని అన్నారు. కచ్చితంగా ఓటు వేయాలనే ప్రజల



ఈ సంకల్పం రాష్ట్రానికి మేలు చేస్తుంది. గత ఎన్నికల్లో 80 శాతం ఓటింగ్ జరిగింది. ఇప్పుడున్న జోరు చూస్తే 85 శాతంపైగా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిణామాన్ని కూటమి స్వాగతిస్తోంది. సాయంత్రం 6 గంటలలోపు క్యూ లైన్‌లో ఉండే ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం ఉంటుంది. దీన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు తమ తీర్పును ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా. నేటి మీ ఓటు.. రేపటి మీ భవితకు బంగారు బాట అవుతుంది. స్వేచ్ఛ, స్వాతంత్యం÷–ర.. కనీస హక్కులతో కూడిన గౌరవప్రదమైన జీవితాన్ని మీకు అందించేది ప్రజాస్వామ్యం. ఆ ప్రజాస్వామ్యాన్ని మీ ఓటుతో కాపాడండని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# న్యూజిలాండ్ నుంచి వచ్చి ఓటు వేటు వేసిన భవ్య శ్రీ



తరంగాలు–పెద్దవూర
నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన భీరెడ్డి భవ్య శ్రీ, బీరెడ్డి బాల్ రెడ్డి, గీత లదంపతుల కుమార్తె. ఈమెకు ఆరు నెలల క్రితం వివాహం అయిది. భార్య భర్త ఇద్దరు న్యూజీలాండ్ లో ఎన్ఆర్ ఐ పనిచేస్తూ డిపెండర్ వుంటున్నారు.ఈ నెల 13 లోక్ సభ ఎన్నికలు సందర్భంగా ఈ నెల 10 న న్యూజిలాండ్ నుంచి 1'57, 000 లు ఖర్చుతో తన సొంత గ్రామానికి చేరుకొని సోమవారం ఓటు హక్కును వినియోగించు కున్నారు.

# కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న బీర్ల ఐలయ్య



తరంగాలు–యాదగిరిగుట
యాదగిరిగుట్ట మండలం సైదాపూరం సోమవారం, కుటుంబ సమేతంగా ఓటు హక్కును ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఓటు హక్కును వినియోగించుకున్నానని, ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రజలందరూ ఉదయం నుండి పోలింగ్ స్టేషన్స్ వద్ద ఓట్లు వేస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో ఐదు గ్యారంటీలను అమలు చేయడంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తున్నారని తెలిపారు.

# డిచ్ పల్లి, ఇందల్ వాయిలో పోలింగ్ ప్రశాంతం

**–పలుచోట్ల మొరాయించిన ఈవీయంలు..**

తరంగాలు–డిచ్ పల్లి
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 6 గంటల వరకు కొనసాగింది. మండలంలోని ఘన్పూర్, ధర్మారం, ముల్లంగి గ్రామాల్లో పోలింగ్ ప్రారంభం కాగానే ఈవీయంలు మొరాయించటంతో అరగంట పాటు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం టెక్నీషియన్స్ ఈవీయంలను సరి చేయటంతో తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. ఎండవేడిమిని దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం లోపే ఓటు వేయడానికి ప్రజలు బారులు తీరారు. మధ్యాహ్నం లోపే 80 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 తర్వాత ఎండవేడిమి చల్లబడిన తర్వాత తిరిగి ఓటర్లు పోలింగ్ బూత్లకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధర్మారం(బి) లో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరావు దంపతులు, రాంపూర్లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి, బీజేపీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్కుమార్, అమృతాపూర్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. డీసీసీబీ ప్రధాన కార్యదర్శి కె. నగేష్ రెడ్డి ముల్లంగి(ఐ) గ్రామంలో పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కును వినియోగించుకున్నారు.



**ఇందల్ వాయి మండలంలో**
ఇందల్ వాయి మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.దర్పల్లి మాజీ ఎంపీపీ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి గౌరరంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి ముదిరాజ్, నల్లవెల్లి లో తాజా మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ కుంటుబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 తర్వాత పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తమకు కేటాయించిన వాహనాల్లో పోలీసు భద్రత నడుమ డిచ్ పల్లి సీఎంసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్లకు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు

# వనపర్తి లోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అనుజ్ఞా రెడ్డి



తరంగాలు–వనపర్తి
వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను వనపర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అనుజ్ఞా రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దేశ అభివృద్ధి కోసం, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ కోసం, దేశ ఆర్థిక శక్తిని పెంచడం కోసం వినియోగించుకోవాలని అన్నారు. అదే విదంగా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, దేశ అభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కమలం గుర్తుకు ఓటేసి నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాట్రపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ప్రత్యేక ఏర్పాట్లు

### - మార్క్ చూపిన జిపి కార్యదర్శి భూక్య మహేందర్



**తరంగాలు-రాయపర్తి**
ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటేనే వెళ్ళామా పని పని చూసుకున్నామా తిరుగు ప్రయాణమయ్యామా అన్నట్లే ఉంటుంది అనేది గత మాట.. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్య మహేందర్ నూతన కార్యానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఉద్యోగి అంటే ప్రజల్లో ఉన్న నిరుపేక్ష భావనను తొలగించారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1996 ఓటర్లకు గాను రెండు పోలింగ్ బూత్ లను (157,158 ) ఏర్పాటు చేశారు. దీనికి గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య మహేందర్ ను రూట్ ఆఫీసర్ పోలింగ్ బూత్ ఇంఛార్జిగా నియమించారు. మహేందర్ ప్రత్యేక చొరవ చూపి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశారు. ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లు ఎండ తీవ్రతకు, ఉక్కపోతకు ఇబ్బందులు పడకుండా ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. ఓటర్ల దప్పిక తీర్చడానికి కూల్ వాటర్, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా టిఫిన్, వెజ్ నాన్ వెజ్ భోజనంతో పాటు స్నాక్స్, కూల్ డ్రింక్స్, మజ్జిగ వంటివి సమకూర్చారు. కార్యదర్శి మహేందర్ చేసిన సౌకర్యాలకు గ్రామ ప్రజలు, ఎన్నికల సిబ్బంది, ఉన్నత అధికారులు హర్షం వ్యక్తం చేశారు. రెండు పోలింగ్ బూతులో సమయం ముగిసేసరికి 91శాతం పోలింగ్ అయినట్లు తెలిపారు.

# ప్రమాదవశాత్తు రిజర్వాయర్లో పడి వ్యక్తి మృతి



**తరంగాలు--ధర్మసాగర్**
ప్రమాదవశాత్తు రిజర్వాయర్లో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం సిరిసిల్ల రాజన్న జిల్లా కేంద్రానికి చెందిన వల్లపు వెంకటేష్ (35), అత్తగారి ఊరు ధర్మసాగర్ మండల కేంద్రంలో అతని తల్లిదండ్రులు చనిపోవడంతో గత ఎనిమిది సంవత్సరాల నుండి ఇక్కడే నివసిస్తున్నారని,మృతునికి మూర్ఛ రోగం ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఉదయం రిజర్వాయర్ దగ్గరికి మలవిసర్జనకు వెళ్ళినాడని, ఆ సమయంలో అతనికి మూర్ఛ ఉన్న క్రమంలో ప్రమాదవశాత్తు రిజర్వాయర్లు పడి మృతి చెందాడని తెలిపారు. అతనికి ఇద్దరి కుమారులు భార్య వాళ్లకు రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు శివపంజనామ నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపారు.

# ఓటు వేసిన కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**తరంగాలు-కరీంనగర్**
కరీంనగర్ ముకరంపుర లోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తన కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**తరంగాలు-కరీంనగర్**
కరీంనగర్ లోని మహిళా డిగ్రీ కళాశాల, వాణినికేతన్ డిగ్రీ కళాశాల, ముక్రాంపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతులను పర్యవేక్షించారు. ఓటింగ్ సరళిని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు, దివ్యాంగులు వయోవృద్ధులు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య



**తరంగాలు-రాయపర్తి**
మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్ఐ వడ్డె సందీప్ కుమార్ కథనం మేరకు మండలంలోని మోరిపిరాల గ్రామానికి చెందిన కాయితోజు విజయ (43) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. తమ వ్యవసాయ పొలం వద్ద ఉన్నటువంటి జమాయిల్ చెట్లను విక్రయించి వచ్చిన డబ్బుతో ఆసుపత్రిలో చూపెట్టుకుందాం అనుకుంటే తమ పెద్ద కుమారుడైన రణదీర్ అవసర నిమిత్తం వాడుకొని తిరిగి ఇవ్వలేదు. ఆస్పత్రిలో చూపెట్టుకుందామంటే డబ్బులు లేకపోవడంతో మనస్థాపాలకి గురైంది. సోమవారం ఉదయం నిద్ర లేచే సరికి విజయ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో చుట్టు పరిసర ప్రాంతాల్లో వెతికారు. చివరికి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో విగత జీవిగా కనిపించింది అని వివరించారు. మృతురాలి భర్త యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# మండలంలో పోలింగ్ ప్రశాంతం..



**తరంగాలు-పెద్దవంగర:**
పార్లమెంట్ ఎన్నికలు మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలం మొత్తం మీద 73.04 పోలింగ్ శాతం నమోదు అయిందని అధికారులు వివరాలు వెల్లడించారు. మండల వ్యాప్తంగా 24, 986 ఓటర్లకు గాను, 18252 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మండలంలో 31 పోలింగ్ స్టేషన్లు, 16 లోకేషన్స్, 3 సెక్టర్లను ఏర్పాటు చేశారు. అవుతాపురం గ్రామంలో ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ తీరును పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో 85.3 పోలింగ్ శాతం నమోదు కాగా, పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో 12.26 పోలింగ్ శాతం తగ్గింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# లక్ష మెజార్టీతో పెద్దపల్లిలో గడ్డం గెలుపు ఖాయం

**- యువతకు ఉద్యోగ,ఉపాధికి పక్క భరోసా**
**- భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్**



**తరంగాలు- మల్హర్ రావు**
పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయమని, మంథని నియోజకవర్గంలో ఒక కొత్త ఇండస్ట్రీ కంపెనీ నెలకొల్పి 20 వేల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై తమకు భరోసా ఉందని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు నేతృత్వంలో గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా పోటీ చేయడం జరిగిందని,ఇందుకు ప్రజలు బారి మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో కాకా చేసిన అభివృద్ధి, సేవలు,చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి ఆధ్వర్యంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు చేస్తున్న సేవలను ప్రజలు గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరుగుతుందన్నారు.మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీదర్ బాబు,శ్రీనుబాబు చేసిన అభివృద్ధి, సేవలకు అసెంబ్లీ ఎన్నికల్లో 32 వేల ఓట్ల మెజార్టీ ఇస్తే ఇప్పుడు లోకసభ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో గడ్డం వంశీకి 50 వేల మేజార్టీ రావడం ఖాయమన్నారు.వంశీ గెలుపుతో మంత్రి శ్రీదర్ బాబు కాటారం డివిజన్ లో యువత ఉపాది కోసం ఒక ఇండస్ట్రీని పెట్టడం జరుగుతుందన్నారు.ఓటితో బిజెపి,బిఆర్ఎస్ లకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నట్లుగా తెలిపారు.దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాకపోతే రాజ్యాంగానికి ప్రమాదం పొంచివు దన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ ప్రకాష్ రావు,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,డివిజన్ యూత్ నాయకుడు రాయల్, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, సురేష్ రావు,కేశారపు చెంద్రయ్య,మేనం సతీష్,తిర్రి సమ్మయ్య, బండి రాజయ్య,కుంట సది,రావుల అంజయ్య,సురేందర్,రాజేష్,అశోక్,తిరుపతి,రాజేశ్వర్ రావు,మేనం శ్రీనివాస్,ఇందారపు సమ్మయ్య రాగం ఐలయ్య,బూడిద చెంద్రయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని చూస్తున్న ప్రజలు

**- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**



**తరంగాలు-మల్హర్ రావు**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలును మరచిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ది చెప్పాలనే ఆలోచనతో ప్రజలు ఉన్నారని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం మంథని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో ఆయన తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడారు ఆనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పథకాలనుపక్కన పడేశారన్నారు. పార్లమెంట్ఎన్నికల్లో ఓట్ల కోసం మళ్లీ పథకాల ఆశ చూపిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తేనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తారనే ఉద్దేశ్యంతో ప్రజలు ఓటింగ్‌లో పాల్గొంటున్నారని ఆయన అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ నాయకత్వంలో జరిగిన సంక్షేమ అభివృద్ది పనులను ప్రజలు చూశారని, అదే విధంగా కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లో ఎలా పథకాలు కనుమరుగైపోతున్నాయో చూశారన్నారు. కేంద్రంలో ప్రశ్నించే గొంతు ఉండాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే అవకాశం ఇవ్వాలని ప్రజలు ఆలోచన చేస్తున్నట్లు ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎంపీపీ తనయుడు



**తరంగాలు-శంకరపట్నం**
పార్లమెంటు ఎన్నికలు సోమవారం నిర్వహిస్తుండగా ఎంపీపీ ఉమెంతల సరోజన తనయుడు సతీష్ రెడ్డి ఓటు వేసేందుకు శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు, హైస్కూల్లో ఓటు వినియోగించుకునేందుకు వేల్లగా పోలీసులు మొబైల్ హలో లేదని మొబైల్ బయటపెట్టి రమ్మనందుకే పోలీసులపై దుసురుగా ప్రవర్తించడమే కాకుండా పోలీసులు విధులకు ఆటంకం కలిగించడంతో పాటు వారి పట్ల దురుసుగా ప్రవర్తించిన సతీష్ రెడ్డి,పై అక్కడే ఉన్న స్థానికులు పలువురు పలు రకాలుగా చర్చించుకున్నట్లు,ప్రత్యేక సాక్షులు తెలిపారు.

# స్పీడ్ పెంచిన అవికాగోర్..



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా బుల్లితెరపై ఎక్కువ పాపులారిటీని సొంతం చేసుకుని వెండితెరపైకి కథానాయికగా అడుగుపెట్టింది అవికా గోర్. సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ ముద్దుగుమ్మ.. యంగ్ హీరో రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్?గా మారింది. ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది.. ఆ సినిమాలో అవికా నటనకు మంచి మార్కులు పడ్డాయి.. మొదటి సినిమాతోనే మెప్పించింది. ఆ తరువాత కూడా అదే రాజ్ తరుణ్ తో కలిసి సినిమా చూపిస్తా మామ సినిమా చేసింది. ఈ సినిమా కూడా మంచి సక్సెస్ అందుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించినప్పటికీ స్టార్ హీరోయిన్?గా సక్సెస్ కాలేకపోయింది. కానీ ఈ అమ్మడి ఫాలోయింగ్ తగ్గలేదు. తెలుగులోనే కాకుండా.. కన్నడలోనూ పలు చిత్రాల్లో నటించింది. ఇక ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీలోనూ సినిమలు చేస్తుంది. ఈ మధ్య ప్రొడ్యూసర్ గా కూడా అడుగువేసింది. ఇక అవికా సోషల్ మీడియా ఫాలోయింగ్ గురించి చెప్పాల్సిన పనే లేదు.. ఈ మధ్య గ్లామర్ గేట్లు ఎత్తిన ఈ అమ్మడు తాజాగా ట్రెడిషన్ లుక్ లో మరోసారి అందరిని ఆకట్టుకుంది.




# డిస్నీలో రానున్న యక్షిణి వెబ్ సీరిస్

ఇప్పటికే డిఫరెంట్ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లతో ఓటీటీ అభిమానులకు ఫేవరేట్ గా మారింది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. ఈ డిజిటల్ ప్లాట్ ఫామ్ త్వరలో యక్షిణిఅనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను బాహుబలి ప్రొడక్షన్ హౌస్ 'ఆర్కా మీడియా వర్క్స్' పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. ఈ సిరీస్‌తోవేదిక, మంచు లక్ష్మి , రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు. రీసెంట్ గా 'యక్షిణి' కమింగ్ సూన్ అంటూ ఈ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇప్పటి దాకా వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్ లకు భిన్నమైన కాన్సెప్ట్ తో 'యక్షిణి'ని రూపొందించారు. ఈ సిరీస్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.

# డేట్లు ఖాళీ లేవంటున్న రష్మిక



కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప-2, రెయిన్‌బో, గర్ల్‌ఫ్రెండ్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. 'పుష్ప-2' చిత్రీకరణ తుదిదశకు చేరుకోగా..మిగిలిన మూడు చిత్రాలు షూటింగ్స్ జరుపుకుంటున్నాయి. ఇక బాలీవుడ్‌లో 'యానిమల్' బ్లాక్‌బస్టర్ విజయంతో ఈ సొగసరికి అవకాశాలు వెల్లువెత్తున్నాయి. 'సికిందర్' సినిమాలో సల్మాన్‌ఖాన్‌తో జోడీ కట్టబోతున్నది. విక్కీకౌశల్‌తో 'ఛావా' సినిమాలో నటిస్తున్నది. హిందీలో మరికొన్ని ఆఫర్లొచ్చినా..డేట్స్ ఖాళీలేని కారణంగా రష్మిక అంగీకరించలేదని అంటున్నారు. మొత్తంగా చూస్తే మరో ఏడాది పాటు రష్మిక మందన్న డేట్స్ దొరకడం కష్టమేనని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.

# డాక్టర్‌ను..యాక్టర్‌ను కావాలనుకున్నవే: శ్రీలీల



సినీ తారల్లో ఇదివరకు చాలామంది డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యానని చెప్పేవాళ్లు. నవతరం కథానాయిక శ్రీలీల మాత్రం డాక్టర్, యాక్టర్ ఈ రెండు వృత్తుల్నీ నాకు నేనుగానే ఎంచుకున్నా అంటోంది. మా ఇంటి వాతావరణం ప్రభావమో ఏమో... పాఠశాల రోజుల్లోనే పెద్దయ్యాక వైద్యురాల్ని కావాలని నాకు నేనుగా నిర్ణయం తీసేసుకున్నా. ఆ దిశగానే నా చదువులు సాగాయి. ఇక నటన అంటారా? నాకు చిన్నప్పట్నుంచీ నాట్యంలో ఉన్న ప్రవేశం నన్ను వేదికలెక్కించింది. ఆ ప్రతిభే నటనవైపూ తీసుకొచ్చింది. ఈ రెండు వృత్తుల ప్రయాణం వేర్వేరుగా అనిపించినా... రెండు కూడా ప్రజలతో ముడిపడినవే కదా. అందుకే రెండింటిపైనా నాకు ఒకే రకమైన ప్రేమ ఉంటుందని చెప్పుకొచ్చింది శ్రీలీల. రొమాంటిక్ ప్రేమకథలన్నా, పీరియాడిక్ కథలన్నా అమితమైన ప్రేమ అని, వాటిల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని చెప్పింది శ్రీలీల.




# ఓటిటిలోకి వస్తోన్న 'విద్య వాసుల అహం'

ఇప్పుడు మరో సినిమా ఇదే ఓటిటి ఆహా లో విడుదలకి సిద్ధం అయింది. ఈ సినిమా పేరు 'విద్య వాసుల అహం' ఇందులో కొంచెం మసాలా కూడా వున్నట్టుగా ఈ సినిమా టీజర్ చూస్తే అర్థం అవుతోంది. అహంతో కూడిన ప్రేమకథ లోని భావోద్వేగాలను, ఇగోలను చూపించడానికి రెడీ అవుతున్నారు విద్య, వాసు. ఈ సినిమా మే 17న ప్రపంచవ్యాప్తంగా ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ప్రీమియర్ కానుంది. ఈ సినిమా కథని కథని టూకీగా చెప్పాలంటే రాహుల్ విజయ్, శివానిలు అసలు పెళ్ళంటే ఇష్టం లేని వాసు, విద్యలుగా ఇందులో కనిపిస్తారు, కానీ ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోవలిసి వస్తుంది. పెళ్లయిన తరువాత ఇద్దరూ ఒకరి అభిప్రాయాలకి, ఇంకొకరు గౌరవించాలి, మాట్లాడుకోవాలి, కానీ కాని ఇద్దరూ నేనే నెగ్గాలి అని అనుకుంటే, అదే ఇగోకి పోతే, ఆ పెళ్లి జీవితంలో ప్రేమ బాధ్యతల మధ్యలో ఇగో వస్తే ఎలా ఉంటుంది అనే నేపథ్యలో కథ జరుగుతుంది. అలాంటి సమయంలో వీరిద్దరూ ఇగోతో కలిసే ఉంటారా లేదా పెళ్ళైన కొత్తలో ఉండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేస్తారా అనేది తెలియాలంటే ఆహాలో మే 17 వరల్డ్ డిజిటల్ ప్రీమియర్ అయ్యే వరకు వేచి చూడాల్సిందే...ఈ సినిమాకి మహేష్ దత్త మొతూరు, లక్ష్మీ నవ్య మక్కపాటి నిర్మాతలు. మణికాంత్ గెల్లి దర్శకుడు. 'విద్య వాసుల అహం' (ఏ లాంగ్ లాంగ్ ఈగో స్టోరి) అనే టాగ్ లైన్ లో వస్తున్నా ఈ సినిమా ఆహాలో ఈ నెల 17న విడుదలవుతోంది అని చిత్ర యూనిట్ వెల్లడించింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**